జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
సోమవారం | 28 | అక్టోబర్ | 2024 ◆ పేజీలు : 7



# నీటి ఉధృతిలో గల్లంతైన వైద్యుడు..

ఎస్సారెస్పీ వరద కాలువలో సరదాగా స్నానానికి వెళ్లిన ముగ్గురు వైద్యులలో ఒకరు అదృశ్యం



2లో...



### వైద్య సిబ్బంది కొరత తో రోగులకు తప్పని తిప్పలు

### హన్మకొండలోని మిషన్ ఆస్పత్రికి తరలింపు

# ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవానికి... సౌకర్యాలు కరువు



**హుజురాబాద్, అక్టోబర్27, ప్రజాజ్యోతి:** హుజురాబాద్ నియోజకవర్గ పరిధిలో వంద పడకల ఏరియా ఆసుపత్రి సౌకర్యాల లేమితో కొట్టుమిట్టాడుతుంది. ప్రసవం కోసం ఓ గర్భిణి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి వెళ్లగా సౌకర్యాలు లేవని హనుమకొండ మిషన్ ఆసుపత్రికి పంపించారు...హుజురాబాద్ పట్టణంలోని 13వ వార్డుకు చెందిన దుబాసి వెన్నెల పురిటి నొప్పులతో అపస్మారక స్థితిలో డెలివరీ కోసం హుజురాబాద్ ఏరియా ఆసుపత్రికి శనివారం సాయంత్రం వచ్చింది. ఈమె క్రిటికల్ కేసుగా ఉందని, బిడ్డ ఎదుగుదల లేదని, సరైన సదుపాయాలు లేవని, వైద్యులు అందుబాటులో లేరని అక్కడి సిబ్బంది తెలిపారు. తల్లీబిడ్డ ఆరోగ్యానికి కూడా గ్యారెంటీ ఇవ్వలేమని చెప్పారు...దాంతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని హన్మకొండలోని

మిగతా 2లో...

# నిరుద్యోగ యువతకు ప్రత్యేక యాప్

### పట్టభద్రులందరు దీనిని సద్వినియోగం చేసుకోవాలి

### ధర్మపురి పట్టణ కేంద్రంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా ప్రత్యేక యాప్ ప్రారంభం



**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:** తెలంగాణ రాష్ట్రంలో పట్టభద్రులకు ఉపాధి ఉద్యోగ కల్పనతో పాటు నిరుద్యోగ నిర్మూలనకై రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు... ఆదివారం ధర్మపురి పట్టణ కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో నిరుద్యోగ యువత కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఉచిత యాప్ ను

మిగతా 2లో...



# 72 మెట్రిక్ టన్నుల బొగ్గు ఉత్పత్తి దిశగా సింగరేణి

- త్వరలో నూతన ఓసీపీలు
- రక్షణలో రాజీ పడేది లేదు
- సింగరేణి సీ&ఎండీ బలరాం నాయాక్

**రామగిరి, అక్టోబర్ 27 (ప్రజాజ్యోతి ):** 72 మెట్రిక్ టన్నుల బొగ్గు ఉత్పత్తి మార్క్ నీ దాటే దిశగా సింగరేణి సంస్థ చేసిన ప్రయత్నాలు తుదిదశకు చేరుకున్నాయని, సింగరేణి సీ&ఎండీ బలరాం నాయాక్ తెలిపారు. ఆర్జీ-3 డివిజన్ లోని ఓసీపీ-1 ప్రాజెక్ట్ 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం రాత్రి నిరావహించిన జూబ్లీ ఉత్సవాలకు ఆయన పాల్గొని మాట్లాడారు. త్వరలో సింగరేణిలో నూతన ఓసీపీలు ఏర్పాటు కానున్నాయని, అందుకు ప్రభుత్వ నుండి రావాల్సిన అనుమతులు పరిష్కారమై త్వరలో పనులు ప్రారంభించినట్లు తెలిపారు. తద్వారా 70 మెట్రిక్ టన్నుల బొగ్గు ఉత్పత్తి నుండి 72 మెట్రిక్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాకారమావుతుందన్నారు. సింగరేణి లోనే మొట్ట మొదటి ఓసీపీగా, ఆర్జీ-3 ఏరియాలో అప్పటి ముఖ్యమంత్రి వెంగళ్ రావు ఓసీపీ-1 నీ ప్రారంభించారనీ, అనంతరం పృద్విభజన యంత్రాన్ని ఎన్టీ రామారావు ప్రారంభించగా, మిగతా ఓసీపీలకు మార్గదర్శకంగా విజయవంతంగా ఓసిపి వన్ గని నడుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ జనరల్ సెక్రటరీ జనక్ ప్రసాద్, డైరెక్టర్ (పా ) జీ.వెంకటేశ్వర్ రెడ్డి, ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకర్ రావు, అడ్రియాల జీఎం కొప్పుల వెంకటేశ్వర్లు, రవి ప్రసాద్, ప్రాజెక్టు ఆఫీసర్ నాలజల రాధాకృష్ణ, ప్రాజెక్టు ఇంజినీర్ విజయ భాస్కర్, ఐఎన్టీయూసీ ఉపాధ్యక్షుడు కోట రవీందర్ రెడ్డి, ఏఐటీయూసీ సెక్రటరీ ఏం.ఆర్.సి.రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్ నుంచి అరుణాచలానికి ప్రత్యేక బస్సు

**జమ్మికుంట, అక్టోబర్27, ప్రజాజ్యోతి:**

హుజురాబాద్ నుంచి అరుణాచలం పుణ్యక్షేత్రానికి ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు ఏర్పాటు చేసినట్టు డిపో మేనేజర్ రవీంద్రనాథ్ తెలిపారు. నవంబర్ 13న మధ్యాహ్నం 2 గంటలకు హుజురాబాద్ నుంచి బయలుదేరి హైదరాబాద్ గుండా కాణిపాకం, గోల్డెన్ టెంపుల్, మహాలక్ష్మి దేవాలయం, జోగులాంబదేవస్థానందర్శనాలు ఉంటాయన్నారు. పెద్దలకురూ.4500,పిల్లలకు రూ.3800 ఛార్జీలు నిర్ణయించమన్నారు. వసతి, భోజనం ఖర్చులు సొంతగా భరించుకోవాలన్నారు.

# గంగుల కమలాకర్ ను పరామర్శించిన జువ్వాడి కృష్ణరావు



**కోరుట్ల , అక్టోబర్ 27, ప్రజాజ్యోతి**

మాజీ మంత్రి కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ మాతృమూర్తి ఇటీవల మరణించగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు కరీంనగర్ పట్టణంలోని గంగుల నివాసంలో కమలాకర్ మాతృమూర్తి చిత్రపటానికి పూలమాల వేసి సంతాపం తెలిపారు అనంతరం కమలాకర్ ను పరామర్శించారు . ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు , జువ్వాడి చంద్రశేఖర రావు తదితరులు ఉన్నారు.

# నిరుద్యోగ యువతకు ప్రత్యేక యాప్

(మొదటి పేజీ తరువాయి... )

అల్ఫోర్స నరేందర్ రెడ్డి తో కలిసి ప్రభుత్వ విప్ అడ్లూరు లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.అల్ఫోర్స్ వీఎన్ఆర్ ఇ-క్లాసెస్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నందుకు చాల సంతోషంగా ఉందని,నరేందర్ గారు నాకు చాలా అప్తులని,భవిష్యత్తులో ఉచిత కోచింగ్ క్లాసులు వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తామని వారు చెప్పడాన్ని అభినందిస్తున్నామని,దానల్లో విద్య దానం గొప్పదని, మనం చదివే విద్య అనేది ఎప్పుడూ వృథాగా పోదు అని,అది ఎక్కడో ఏదో సమయంలో ఉపయోగపడుతుందని,ఉన్నతమైన చదువులు చదివిన వ్యక్తి ఒక ప్రజాప్రతినిధి ఐతే వారి విధానాల ద్వారా అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు మేలు జరిగే అవకాశాలు మెండుగా ఉంటాయని దానికి ఉదాహరణగా మంత్రివర్యులు శ్రీధర్ బాబు గారిని చెప్పవచ్చని,కాబట్టి విద్య విషయంలో ఎప్పుడు నిర్లక్ష్యం తగదని,రాష్ట్ర ప్రభుత్వంకూడా విద్యరంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఈ సందర్భంగా తెలిపారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న నిరుద్యోగ యువతకు ఈ యాప్ ను అంకితమిస్తున్నానని పేర్కొన్నారు.. ఈ ప్రత్యేక యాప్ లో స్టడీ మెటీరియల్ వీడియో లెసన్స్ ప్రాక్టీస్ టెస్ట్ పేపర్లు 6 నెలల పాటు ఉచితంగా అందజేస్తామని అన్నారు.ఎమ్మెల్సీగా గెలిచిన తర్వాత ఉమ్మడి నాలుగు జిల్లాలలో ప్రతి జిల్లా కేంద్రంలో ఉచిత కోచింగ్ సెంటర్ నిలకలుస్తానని పేర్కొన్నారు... తాను నెలకొల్పిన విద్యాసంస్థలలో 5000 కుటుంబాలకు ఉపాధి కల్పిస్తున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నీటి ఉధృతిలో గల్లంతైన వైద్యుడు..

## ఎస్సారెస్పీ వరద కాలువలో సరదాగా స్నానానికి వెళ్లిన ముగ్గురు వైద్యులలో ఒకరు అదృశ్యం

**మెట్ పల్లి, అక్టోబర్ 27, ప్రజా జ్యోతి :**

మండలంలోని విట్టంపెట్ గ్రామ శివారులో ఎస్సారెస్పీ వరద కాలువలో సరదాగా స్నానానికి వెళ్లిన ముగ్గురు వైద్యులలో ఒకరు గల్లంతయ్యారు. డీఎస్పీ ఉమామహేశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం మెట్లచిట్టాపూర్ గ్రామానికి సరదాగా వచ్చిన వైద్యులు తిరిగి విట్టంపెట్ గ్రామ శివారులో గల వరద కాలువ మీదుగా తిరిగి వెళ్తుండగా ఎస్సారెస్పీ కాలువలో ప్రశాంత్, ఉదయ్ కుమార్ అనే వైద్యులు సరదాగా స్నానానికి వెళ్లారు. ఒక్కసారిగా వరద నీరు ఎక్కువ కావటంతో ఉదయ్ కుమార్ అనే వ్యక్తి ఊపిరి ఆడక నీటిలో గల్లంతు కావడంతో వెంటనే ప్రశాంత్ అక్కడ ఉన్న వారికి సమాచారం అందించారు. గల్లంతైన వైద్యుడు ఉదయ్ స్వస్థలం హన్మకొండ కాగా మెట్ పల్లి పట్టణంలోని శ్రీ యశోద ఆసుపత్రిలో డాక్టర్ విధులు నిర్వహిస్తున్నాడని, గల్లంతైన వ్యక్తి కోసం సీఐ నిరంజన్ రెడ్డి, ఎస్సై చిరంజీవి సిబ్బందితో గాలింపు చర్యలు చేపడుతున్నారని డీఎస్పీ తెలిపారు. ఫైర్ స్టేషన్ సిబ్బందికి కూడా సమాచారం అందించామని, రాత్రి వరకు గల్లంతైన వ్యక్తి కోసం గాలింపు చర్యలు చేపడతామని తెలిపారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవానికి సౌకర్యాలు కరువు



(మొదటి పేజీ తరువాయి... )

మిషన్ ఆస్పత్రికి వెళ్లారు. వెన్నెలకు సర్జరీ అవసరమని అక్కడి వైద్యులు తెలిపారు. అలాగే రక్తం కూడా అవసరం ఉంటుందని తొందరగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. దీంతో కుటుంబ సభ్యులు సామాజిక సేవకులు జెన్ ప్యాక్ సాఫ్ట్వేర్ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ సబ్బని వెంకట్ ని ఫోన్ లో సంప్రదించారు. ఆయన తక్షణమే స్పందించి మిషన్ ఆస్పత్రి సూపరింటెండెంట్, సిబ్బందితో మాట్లాడి రక్తంతో పాటు ఇతర ఏర్పాట్లను తన అనుచరుల ద్వారా చేయించారు....దాంతో సర్జరీ సజావుగా జరిగి వెన్నెల పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. ఏరియా ఆస్పతి సిబ్బంది బిడ్డ ఎదగలేదని చెప్పడంతో వారి అవగాహనా రాహిత్యానికి వెన్నెల కుటుంబ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు.. గత వారం రోజుల క్రితమే గర్భిణీలకు ప్రసవం ఉదయం హాస్పటల్ కి వస్తే సాయంత్రం అయినా కూడా ప్రసవాలు చేయకపోయినా సంఘటన జరిగి స్థానికులు మండిపడిన విషయం మర్చిపోకముందే హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది మరో సారి నిర్లక్ష్యం తో ప్రసవానికి వచ్చిన వెన్నెల పై చూపించారు.. హుజరాబాద్ ఏరియా ఆసుపత్రి పేద ప్రజలకు సరైన వైద్య సేవలు ఎప్పుడు అందిస్తారని స్థానికులు మండిపడుతున్నారు..కాగా స్వార్థ రాజకీయాలు మానుకోవాలని జెన్ ప్యాక్ సాఫ్ట్వేర్ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ సబ్బని వెంకట్ అన్నారు. వంద పడకల ఆసుపత్రిలో డాక్టర్లను, గుండె వైద్య నిపుణుడిని నియమించాలని కోరారు. అన్ని పార్టీల నేతలు పేద ప్రజల ఆరోగ్యం మీద దృష్టి పెటాలని సూచించారు.

# పాలకూరతో పది లాభాలు



ఆరోగ్యాన్ని ప్రసాదించడంలో 'పాలకూర'ది ప్రత్యేక స్థానం. ఆకుకూరల్లోనే.. ఇదో దివ్యౌషధం! శరీరానికి కావాల్సిన అన్నిరకాల విటమిన్లు, ఖనిజాలకూ ఇది నిలయం. అలాంటి పాలకూరను తినడం వల్ల కలిగే 'పది' అద్భుతమైన ప్రయోజనాలు ఇవి.

**ఐరన్:** రక్తంలో హిమోగ్లోబిన్ ఉత్పత్తిని పెంచడంలో ఐరన్ కీలకపాత్ర పోషిస్తుంది. 100 గ్రాముల పాలకూర తీసుకుంటే 2.7 మిల్లీ గ్రాముల ఐరన్ మన శరీరానికి లభిస్తుంది.

**కాల్షియం:** మహిళల్లో కాల్షియం లోపిస్తే.. ఎముకలు బలహీనంగా మారుతాయి. ఇక గర్భస్థ శిశువులో ఎముకలు, దంతాల ఎదుగుదలకు కాల్షియం అత్యవసరం. 100 గ్రాముల పాలకూర ద్వారా 99 మైక్రో గ్రాముల కాల్షియం దొరుకుతుంది.

**ఫైబర్ :** జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడంలో ఫైబర్ కు సాటి ఏదీ లేదు. మలబద్ధకం సమస్యను తగ్గించడంలోనూ ముందుంటుంది. పాలకూరలో కేలరీలు తక్కువ, ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. బరువు తగ్గాలనుకునేవారికి ఇది మంచి ఆహారం. 100 గ్రాముల పాలకూర తినడం ద్వారా 2.2 గ్రాముల ఫైబర్ మన శరీరానికి అందుతుంది.

**పొటాషియం:** శరీరంలో వివిధ జీవక్రియల నిర్వహణలో పొటాషియం పాత్ర ఎంతో కీలకం. రక్తపోటును అదుపులో ఉంచి, గుండె జబ్బులను నిరోధిస్తుంది. ముఖ్యంగా.. పోస్ట్ మెనోపాజ్ దశలో ఉన్న మహిళలకు ఇది అత్యవసర పోషకం. 100గ్రాముల పాలకూరను తీసుకోవడం ద్వారా 558 మిల్లీ గ్రాముల పొటాషియం పొందవచ్చు.

**ఫోలెట్ :** పిల్లల కోసం ప్రయతిస్తున్నవారికీ, గర్భిణులకూ ఫోలెట్ ఎంతో అవసరమని వైద్యులు చెబుతున్నారు. గర్భస్థ పిండం ఎదుగుదలకు, అభివృద్ధికి అవసరమైన ముఖ్యమైన పోషకాలలో ఫోలెట్ కూడా ఒకటి. శిశువు మెదడు, వెన్నెముక అభివృద్ధిలోనూ ఇది కీలకంగా ఉంటుంది. 100 గ్రాముల పాలకూరలో 165 మైక్రో గ్రాముల ఫోలెట్ లభిస్తుంది.

**విటమిన్ ఎ:** కంటి చూపును మెరుగుపరచడం, చర్మాన్ని మెరిపించడంలో విటమిన్ ఎ కీలకం. జుట్టు పెరుగుదలకూ సాయపడుతుంది. కాబట్టి, అందాన్ని కాపాడుకోవాలంటే.. పాలకూరను ఆహారంలో భాగం చేసుకోవాల్సిందే! 100 గ్రాముల పాలకూరలో 141 మైక్రో గ్రాముల విటమిన్ ఎ అందుతుంది.

**విటమిన్ సి:** గొప్ప యాంటి ఆక్సిడెంట్ గా పని చేసే విటమిన్ సి.. గాయాలను నయం చేయడంలో సాయపడుతుంది. అయితే, పాలకూరను ఎక్కువ సేపు మరిగిస్తే.. అందులోని విటమిన్ సి ఆవిరైపోతుంది. అందుకే, సలాడ్ రూపంలో తీసుకోవడం మంచిది. 100 గ్రాముల పాలకూర ద్వారా 28.1 మిల్లీ గ్రాముల విటమిన్ సి అందుతుంది.

**విటమిన్ కె:** వెన్నునొప్పి, జుట్టు రాలడం అతివలను ఎక్కువగా వేధించే సమస్యలు. వీటిని నివారించడంలో విటమిన్ కె.. ప్రధాన పాత్ర పోషిస్తుంది. 100 గ్రాముల పాలకూర ద్వారా 482.9 మైక్రో గ్రాముల విటమిన్ కె శరీరంలోకి చేరుతుంది.

**సోడియం:** కండరాలు, నాడీవ్యవస్థ పనితీరు బాగుండాలంటే.. శరీరంలో కావాల్సినంత సోడియం ఉండాలి. శరీరంలో సోడియం తక్కువగా ఉంటే.. తీవ్రమైన తలనొప్పి, కండరాల బలహీనత వేధిస్తాయి. 100 గ్రాముల పాలకూరలో 79 మిల్లీగ్రాముల సోడియం ఉంటుంది.

**మెగ్నీషియం:** హార్మోన్ల నియంత్రణ మొదలుకొని ఎముకల ఆరోగ్యం వరకు అన్నిటినీ మెగ్నీషియం క్రమబద్ధీకరిస్తుంది. 100 గ్రాముల పాలకూర తీసుకోవడం ద్వారా 79 మైక్రో గ్రాముల మెగ్నీషియం లభిస్తుంది.

# చల్లూరు మన్ కీ బాత్ కార్యక్రమం వీక్షించారు





**వీణవంక ,అక్టోబర్ 27, ప్రజాజ్యోతి** వీణవంక మండలంలోని చల్లూరు గ్రామంలో 85వబూత్‌లో మన్‌కీబాత్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి నేరెళ్ల ఆంజనేయులు పాల్గొని మాట్లాడుతూ బిజెపి పార్టీ బలోపేతం ప్రతి కార్యకర్త పనిచేయాలని సభ్యత్వం కార్యక్రమాన్ని కరీంనగర్ జిల్లా మొదటి స్థానంలో ఉండేలా చూడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రామిడి ఆదిరెడ్డి,రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ పుప్పాల రఘు,జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు,సభ్యత్వ నమోదు జిల్లా కో కన్వీనర్ చెన్నమాధవునీ నరసింహా రావు,మండల నాయకులు పెద్ది మల్లారెడ్డి,ముత్యాల రవి బూత్ అధ్యక్షులు బుర్ర సదానందం బొంగోని అజయ్,గుడెపు శివ,బోదాసు రాజయ్య , రవి,శంకర్,నవీన్,హరీష్, గోపి,మనీ,అరుణ్ నాయకులు పాల్గొన్నారు.

# మేదర సంఘానికి ఆర్థిక సాయం చేసిన యుఫ్ టీవీ సీఈవో



**వీణవంక అక్టోబర్ 27:(ప్రజాజ్యోతి)**

వీణవంక మండల కేంద్రానికి చెందిన మధిర వెంకటేష్,వీణవంక మేదర సంఘం అధ్యక్షులు కుచనపెల్లి రాజు మరియు కుల పెద్దల ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం మేదర సంఘ ఆధ్వర్యంలో మేదర కులస్తులు నిర్వహించుకునే వినాయకుని నవరాత్రుల ఉత్సవాలు మరియు దేవి నవరాత్రులు అలాగే ఆడపడుచులు ఆడుకునే బతుకమ్మ పండుగలకు తమకు సౌండ్ బాక్స్ లకి ఆర్థిక సహాయం కావాలని యూఫ్ టివి,టూరిటో సీఈఓ పాడి ఉదయ్ నందన్ రెడ్డిమేదర కులస్తులు అడిగినారు,తక్షణమే స్పందించి వారి అనుచరులచే 2,0000/– రూపాయల ఆర్థిక సహాయాన్నిమేదరసంఘంకులస్తులకుఅందజేశారు.మేదర కుల సంఘం జిల్లా కార్యదర్శి కుచనపెల్లి గణేష్ మాట్లాడుతూగతంలోమాపంటపొలాలల్లోవెలసిన శ్రీనరసింహస్వామి గుడి నిర్మాణానికి గతంలో పాడి ఉదయ్ నందన్ రెడ్డి 5000/– విరాళంగా అందజేశారని మా మేదర కులస్తులకు సంబంధించిన ప్రతి కార్యక్రమంలో మాకు చేదోడు వాదోడుగా అండగా నిలుస్తున్నారని పేర్కొన్నారు.పాడి ఉదయ్ నందన్ రెడ్డి మేదరకులస్తులు అందరూ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలోవీణవంక మాజీ జడ్పీటీసీదసారపు ప్రభాకర్,వెన్నంపల్లి నారాయణ, వీణవంక మేదర సంఘం అధ్యక్షులు కూచిన పెల్లి రాజు,అమృత ప్రభాకర్, సమిండ్ల ప్రకాష్,కూచిన పెల్లి గణేష్, కుమారస్వామి, సాంబయ్య,రాజమౌళి, సారయ్య, మల్లయ్య,రాములు, శనిగరపు రమేష్, మల్లయ్య,దసారపు లోకేష్,అశోక్,వంశీ, సంతోష్, తాళ్లపెల్లికుమారస్వామి,తొట్లరాకేష్,సిరిగిరి రాజశేఖర్, చందు,రాకేష్,తదితరులు పాల్గొన్నారు.

# వొడితల ప్రణవ్ ను విమర్శించే నైతిక స్థాయి బిఆర్ఎస్ నాయకులకు లేదు

**కౌశిక్ రెడ్డి ఇకనైనా హుజురాబాద్ అభివృద్ధిపై దృష్టి పెట్టు.**

**ఎన్నికల్లో ఇచ్చిన 1000కోట్ల హామీ ఏమైంది.**

**బిఆర్ఎస్ నాయకులపై మండిపడ్డ కాంగ్రెస్ శ్రేణులు.**




**హుజురాబాద్, అక్టోబర్ 27,ప్రజాజ్యోతి:**

కాంగ్రెస్‌పార్టీహుజురాబాద్‌నియోజకవర్గఇంఛార్జివొడితలప్రణవ్‌నువిమర్శించేనైతికత,స్థాయిబీఆర్ఎస్‌నాయకులకు లేదని కాంగ్రెస్ నాయకులు అన్నారు.ఆదివారం హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు.వారు మాట్లాడుతూ కౌశిక్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒకలాగా అధికార పక్షంలో ఉన్నప్పుడు ఒకలాగా మాట్లాడుతూ రాజకీయ పబ్బం గడుపుకుంటున్నాడని,శనివారం రోజున బీఆర్ఎస్ నాయకులు మాట్లాడిన మాటల్లో నిజం లేదని ఇంకోసారి ఇలాంటి మాటలు మాట్లాడితే వారు చేసిన రాచకాలు,భాగోతాలు బయటకు తీస్తామని,హుజురాబాద్‌మాజీమార్కెట్ చైర్మన్‌డాల్ రెడ్డి మార్కెట్ పదవిని అడ్డుపెట్టుకొని ఏ మేం చేశాడో ప్రజలందరికీ తెలుసునని త్వరలోనే అవన్నీ బయటికి వస్తాయని హెచ్చరించారు.హుజురాబాద్ నుండిఎమ్మెల్యేగాకౌశిక్‌రెడ్డినిగెలిపిస్తే హుజురాబాద్ అభివృద్ధిని గాలికి వదిలేసి హైదరాబాద్ లోని కెసిఆర్,కేటీఆర్,హరీష్ రావులకు సంచులు మోస్తూ పనిచేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో హుజరాబాద్ నియోజకవర్గం అభివృద్ధికి 1,000కోట్ల రూపాయలు తీసుకు వస్తానని ఆమె ఇచ్చి దానిని వదిలేసి వారంకు ఒక ప్రెస్ మీట్ పెడుతూ సంచలన వ్యాఖ్యలు చేస్తూ వైరల్ కావాలని ఉద్దేశంతో కేసీఆర్ కేటీఆర్ దగ్గర ఏదో పేరు సంపాదించాలని తన స్థాయిని దిగజార్చుకుంటున్నాడని ఎద్దేవా చేశారు..ఇంకోసారి ప్రణవ్ బాబు పై అవాకులు చవాకులు పేలితే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొల్లూరి కిరణ్,సొల్లు బాబు,నేరేళ్ళ మహేందర్ గౌడ్,కొలిపాక శంకర్,సందమల్ల బాబు,సోషల్ మీడియా కో ఆర్డినేటర్ మిడిదొడ్డి రాజు,తునికి రవి,గంటా కిరణ్ రెడ్డి,కెఆర్ భిక్షపతి,యండి చాంద్ పాషా,పుల్ల రాధ,బుర్ర రేణుక,యండి రియాజ్,సొల్లు సునిత,షిలగాని లక్ష్మి,సునిత తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

**కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్.**



**హుజురాబాద్, అక్టోబర్27,ప్రజాజ్యోతి:**

అర్హులైన ప్రతి పేదవాడికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో లబ్దిదారులకు పది లక్షల విలువ చేసే ఎల్.ఒ.సీ లను,సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రమాదవశాత్తు,వివిధ అనారోగ్య సమస్యలతో చికిత్స పొంది ఆర్థిక భారం భరించలేక ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకున్న వారందరికీ ఆదివారం చెక్కులు అందజేశామని, ప్రతి నిరుపేద కి భాద్యతగా అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని అన్నారు..నియోజకవర్గంలో ఎవరికి ఏ సమస్యలు ఉన్నా అండగా ఉంటామని నియోజకవర్గ ప్రజలకు అండగా ఉంటామని అన్నారు..సీ ఎం ఆర్ఎఫ్ చెక్కులు మంజూరు చేసిన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి,మంత్రి పొన్నం,పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ కృతజ్ఞతలు తెలిపారు...ఈ కార్యక్రమంలో వివిధ మండలాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఉద్యమ కారుల హామీలు అమలు చేయండి



**వీణవంక అక్టోబర్ 27: (ప్రజాజ్యోతి)**

ఎన్నికల సమయంలో ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని వీణవంక ఉద్యమ కారులు ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఎన్నికల సమయంలో మాకు ఉద్యమ కారులకు ఇచ్చినహామీలు అమలు చేయాలని కోరుతున్నము.250గజాలు స్థలం,పెన్షన్లను వెంటనే అమలు చేయాలి.వచ్చే శాసన సభ సమావేశాల్లో ప్రత్యేక బడ్జెట్ కేటాయించి తమను ఆదుకోవాలన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు తాము చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికైనా ఉద్యమకారులను గుర్తించాలన్నారు.ఉద్యమ కారుల మండల పోరం అధ్యక్షుడు పేరుమాండ్ల సంపత్,కండె మహేందర్,సంఘి గట్టయ్య ,చింతల రాజిరెడ్డి,కుమార్ తదితరులు ఉన్నారు.

# రామగిరి ఖిల్లా ను సందర్శించిన జేఎన్టీయూహెచ్ రిజిస్టార్





**రామగిరి, అక్టోబర్ 27 (ప్రజాజ్యోతి):**

జేఎన్టీయూహెచ్ రిజిస్టార్ డా. కే.వెంకటేశ్వరరావు ఆదివారం రామగిరి ఖిల్లాను అయన సతీమణితో కలిసి సదర్శించారు. రాష్ట్ర పోలీస్ విభాగంలో అకౌంటెంట్స్ అధికారిగా పనిచేస్తున్న రామలక్ష్మి తో కలిసి చారిత్రాత్మకమైన రామగిరి కిల్లాను నాలుగు గంటల పాటు పర్యటించిన రిజిస్టార్ ప్రాచీన కాలం నాటి కట్టడాలను ప్రదేశాలను తిలకించి ముగ్ధులైనారు. ఆయన వెంట రిజిస్టార్ పిఏ భాస్కర్ జేఎన్టీయూ మంథని పరిపాలన అధికారి సుమన్ తదితరులు ఉన్నారు.

## ఖని లో హమాలీ కార్మికుల నిరసన



*గోదావరిఖని, అక్టోబర్ 27(ప్రజాజ్యోతి)*

రామగుండం కార్పొరేషన్ కూరగాయల మార్కెట్ లో పని చేస్తున్న హమాలీలు ఆదివారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కూలీ రేట్లు పెంచ కుంటె ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా (ఏఐటియుసి) అధ్యక్షులు ఎం.ఏ.గౌస్ మాట్లాడారు.గోదావరిఖని కూరగాయల మార్కెట్ లో దాదాపు రెండు వందల మంది హమాలీ వర్కర్స్ హోల్ సేల్ వ్యాపారులవద్దముప్పెసంవత్సరాలుగాపని చేస్తున్నారని,వారికి మూడు సంవత్సరాల క్రితం పెంచిన కూలీ రేట్లు చెల్లిస్తున్నారని తెలిపారు. కూలీ రేట్లు పెంపు కాలపరిమితి ముగిసి సంవత్సరం గడిచినప్పటికి ఇప్పటి వరకు కూలీ రేట్లు పెంచలేదని,పలుమార్లు రేట్లు పెంచాలని లేఖలు ఇచ్చినప్పటికి ఇలాంటి ప్రయోజనం కలగడం లేదన్నారు. రేట్లు పెంచకుండా హోల్ సేల్ వ్యాపారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని గౌస్ ఆరోపించారు. చాలిచాలని కూలి రేట్ల చెల్లింపు తో, వారు మార్కెట్ లో ఉన్న అధిక రేట్ల వల్ల నిత్యావసర వస్తువులు తెచ్చుకోలేక అనేక అవస్తలు పడుతున్నారని వాపోయారు.తక్షణమే హోల్ సేల్ వ్యాపారులు స్పందించి హమాలీ కార్మికుల కూలీ రేట్లు పెంచాలని డిమాండ్ చేశారు.లేనిపక్షం లో ఏఐటియుసి ఆద్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు కండె లక్ష్మయ్య,రాంచందర్, సతీష్, ఎం.డి.జానీ మియా పాల్గొన్నారు.

## నవాబుపేట ముదిరాజ్ కుల సంఘం అధ్యక్షుడిగా గూళ్ళ కనకయ్య ఎన్నిక

★ ఐక్యతతో సంఘ అభివృద్ధికి కృషి చేస్తామని హామీ..

★ కనకయ్యను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించిన పలువురు...



*చిగురుమామిడి, అక్టోబర్ 27 (ప్రజాజ్యోతి)*



కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామ ముదిరాజ్ కుల సంఘం అధ్యక్షుడిగా గుల్ల కనకయ్య ఆదివారం ఎన్నికైనట్లు సొసైటీ అధ్యక్షులు గుళ్ల బాలయ్య తెలిపారు.ఆదివారం ముదిరాజ్ సంఘం భవనంలో ఎన్నికల నిర్వహించగా కనకయ్య గెలుపొందినట్లు తెలిపారు.తన ఎన్నికకు సహకరించిన కుల సంఘం సభ్యులందరికీ కనకయ్య పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.అందరి సహకారంతో సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని కనకయ్య పేర్కొన్నారు.ఎన్నికైన కనుకయ్యను పలువురు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.శ్రీ పెద్దమ్మతల్లి ఆలయం జాతరకు పూర్తవుతుందని,త్వరలోనే విగ్రహ ప్రతిష్టను పెద్ద ఎత్తున నిర్వహిస్తామని సంఘం నాయకులు తెలిపారు.210మంది సభ్యులు ఉన్న ముదిరాజ్ సంఘానికి 4గుంటల స్థలంలో కమ్యూనిటీ భవనం నిర్మించామని,చుట్టూ ప్రహరీ గోడ కోసం నిధులు మంజూరు చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ను వారు కోరారు.ఈ కార్యక్రమంలో మత్స్య పారిశ్రామిక సహకార సొసైటీ అధ్యక్షులు గుళ్ళ బాలయ్య, ఉపాధ్యక్షులు గూళ్ల వెంకటేశం,కార్యదర్శి పిల్లి కొమురయ్య, కుల సంఘం మాజీ అధ్యక్షులు కడారి రాజమౌళి,డైరెక్టర్లు గూళ్ళ బాలయ్య,గూళ్ల రవి,పొలవేణి, సంపత్,పిల్లి రమేష్,పిల్లి వేణు, పిల్లి శ్రీనివాస్ కుల సంఘం సభ్యులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వాగ్దేవి అభిమతం సమాజ హితం

### సేవా కార్యక్రమాలలో సాటి లేని మేటి వాగ్దేవి వనిత క్లబ్

*ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:*





ఉగాది పర్వదినం రోజున కరీంనగర్ లో ప్రారంభమైన వాగ్దేవి వనిత క్లబ్ సేవా కార్యక్రమాలలో అగ్రగామిగా కొనసాగుతోంది. ఆరు నెలల్లోనే 70 కి పైగా కార్యక్రమాలు నిర్వహించి పలువురి ప్రశంసలు పొందుతోంది. వాగ్దేవి వనిత క్లబ్ కరీంనగర్ నిర్వహించిన విశిష్ట కార్యక్రమాలు సమాజ హితాన్ని చాటి చెబుతున్నాయి.ఎన్నికల సమయంలో ఓటు విలువ తెలిపే కరపత్రాన్ని ముద్రించి అంబేద్కర్ స్టేడియంలో వాకర్స్ కు పంచి ఓటు పట్ల అవగాహన, చైతన్యాన్ని కలిగించారు.వాగ్దేవి వనితా క్లబ్ చేపట్టిన మరొక విశిష్ట కార్యక్రమం పున్నమి రోజు కుంకుమ పూజ. "పున్నమి రోజు కుంకుమ పూజ" అనే ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టి వివిధ ఆలయాలలో క్లబ్ సభ్యులచే కుంకుమ పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే అంగన్వాడి నిర్వహించిన బాలామృతం సీమంతం కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలకు చీరలు పంపిణీ చేశారు.శ్రీరామ నవమి రోజున సీతారామచంద్ర స్వామి కళ్యాణానికి బంగారు పుస్తెలు మట్టెలు స్థానిక వావిలాలపల్లి రామాలయంలో అందజేశారు. అలాగే సారెను అమ్మవారికి సమర్పించారు. క్లబ్బు పాలకమండలి సభ్యుల ప్రమాణస్వీకారం ఉగాది రోజున జరిగిన సందర్భంగా పంచాంగ శ్రవణం, సేవా కార్యక్రమంలో భాగంగా బియ్యం పంపిణీ చేశారు. వాసవి అమ్మవారి జయంతి సందర్భంగా ప్రతి వారం వాసవి మాత జీవిత చరిత్ర పారాయణ కార్యక్రమాన్ని చేపట్టారు. హనుమాన్ జయంతి సందర్భంగా హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రపంచ పుస్తక దినోత్సవం సందర్భంగా వెంకట్ ఫౌండేషన్ వారు నిర్వహిస్తున్న బాల గోకులంలో అనాథ బాలలకు డిక్షనరీలను అందజేశారు. మాతృ దినోత్సవాన్ని పురస్కరించుకొని కన్యకా పరమేశ్వరి ఆలయంలో మాతృపాదపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. వాసవి మాత జయంతి సందర్భంగా మేళతాళాలతో మంగళహారతులతో ఊరేగింపు నిర్వహించారు. వీరబ్రహ్మేంద్ర అనాథ వృద్ధాశ్రమంలో వంట సామాను వితరణ చేశారు. ఆలయాల సందర్శనల్లో భాగంగా కొండపాక అష్టాదశ శక్తి పీఠాల టెంపుల్, కాసంపేట మనసా దేవి ఆలయ సందర్శన, పారువెళ్ల లక్ష్మీ గణపతి ఆలయ సందర్శన కోసం క్లబ్ సభ్యులను తీసుకువెళ్లారు. అపోలో హాస్పిటల్ వారి సహకారంతో క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని దిగ్విజయంగా నిర్వహించారు. మొక్కలు నాటే కార్యక్రమాన్ని క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించడంతోపాటు ఇతర క్లబ్ సభ్యులకు మొక్కలను అందజేశారు.లక్ష్మీగణేశా చండి గోసేవ ట్రస్ట్ వారు నిర్వహించే గోశాలలో పితృదోష పరిహార పూజ కార్యక్రమాన్ని క్లబ్ సభ్యులతో నిర్వహించారు. విద్యార్థులకు స్కూల్ బ్యాగుల వితరణ చేశారు. మున్సిపల్ కార్మికులకు బియ్యం, కూరగాయలు, నిత్యవసర వస్తువుల వితరణ కార్యక్రమాన్ని క్లబ్ పక్షాన ప్రత్యేకంగా నిర్వహించారు. ఉదయాస్తమాన సేవల కార్యక్రమంలో భాగంగా వాసవి అమ్మవారి ఆలయంలో పావు కిలో వెండి సమర్పించడంతో పాటు ఒక తోపుడు బండి ఇచ్చారు. అంధుల ప్రభుత్వ పాఠశాలలో బ్లైండ్ స్టిక్స్ అందజేశారు. పాఠశాల పిల్లలకు నోట్బుక్ లు, కంపాస్ బాక్సులు అందజేశారు. ట్రాఫిక్ కానిస్టేబుల్స్ కి మాస్కులు అందజేశారు. అంబేద్కర్ స్టేడియంలో క్లబ్ సభ్యులకు చెస్, బ్యాడ్మింటన్ షటిల్ పోటీలు నిర్వహించారు. ప్రపంచ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. డాక్టర్స్ డే కార్యక్రమాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేసి వైద్యులను సన్మానించారు. ఆషాఢ మాసం మెహందీ సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు. స్థానిక సాత్విక హాస్పిటల్స్ సహకారంతో ఉచిత మహిళా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. పూరి జగన్నాథ రథయాత్ర సందర్భంగా ప్రసాదాలు సమర్పించారు. స్నేహితుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించి పూర్వ అధ్యక్షురాళ్లను సన్మానించారు.స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.గీతా మందిరంలో జరిగిన కోటి కుంకుమార్చనలో క్లబ్ సభ్యులు దాదాపు 40 మంది పాల్గొన్నారు. స్థానిక ధన్గర్ వాడి ప్రాథమిక పాఠశాలలో ఎలక్ట్రిక్ బెల్,నోట్ బుక్స్, పెన్నుల పంపిణీ, ప్లేట్స్ వితరణ, వాటర్ ట్యాంక్ అందజేశారు.అలాగే మహిళా మున్సిపల్ కార్మికులకు చీరలను పంపిణీ చేశారు.నియో హెల్పింగ్ హాండ్స్ అనాథ పిల్లల ఆశ్రమంలో పిల్లలకు నోట్ బుక్స్ బిస్కెట్లు ప్యాకెట్స్ పంచారు. రెడ్ క్రాస్ సొసైటీ వారి బ్లడ్ బ్యాంకులో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో మహిళా సాధికారత సదస్సును ఘనంగా నిర్వహించి జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారిని సరస్వతి ప్రసంగాన్ని ఏర్పాటు చేశారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా స్థానిక ధనగర్ వాడి పాఠశాలలో మహిళా టీచర్లను ఘనంగా సన్మానించారు.వాసవి వారోత్సవాలలో భాగంగా స్థానిక ప్రెస్ క్లబ్ లో జర్నలిస్టులను సన్మానించారు. వినాయక చవితి సందర్భంగా మట్టి వినాయకుల పంపిణీ చేశారు.ఫిలింభవన్ లో ఇంజనీర్స్ డే వేడుకలు నిర్వహించి ఇంజనీర్లను సన్మానించారు. ప్రకృతి పర్యావరణ సంరక్షణ కోసం చెట్లను పెంచే కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులచే సీడ్ బాల్స్ ఆరువేలకు పైగా తయారు చేసి ఫారెస్ట్ అధికారులకు అందజేశారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పేదలకు బ్లాంకెట్లను పంపిణీ చేసారు. బతుకమ్మ సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు. ఆరోగ్యానికి నడక ప్రాధాన్యతను తెలియజేస్తూ అంబేద్కర్ స్టేడియంలో వాకథాన్ కార్యక్రమం నిర్వహించారు. క్లబ్ అధ్యక్షురాలుగా మాడిశెట్టి ఉమాదేవి, ప్రధాన కార్యదర్శిగా ఎం స్వరూప బాధ్యతలు నిర్వహిస్తూ తమదైన సృజనాత్మక కార్యక్రమాలను చేపట్టి పలువురి ప్రశంసలు పొందుతున్నారు.

## రెడ్డి జేఏసీ మండల అధ్యక్షుడుగా కలవాలా రాజేశ్వర్ రెడ్డి

★ మండల ఉపాధ్యక్షుడుగా కరివేద మహేందర్ రెడ్డి

★ మండల ప్రధాన కార్యదర్శిగా మంకు శ్రీనివాస్ రెడ్డి

★ రెడ్డిల సమస్యల పరిష్కారానికి కృషి

*చిగురుమామిడి అక్టోబర్ 27(ప్రజాజ్యోతి)*



కరీంనగర్ జిల్లా రెడ్డి జెఏసి ఆధ్వర్యంలో చిగురుమామిడి మండల రెడ్డి జెఏసి మండల కమిటీని ఆదివారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఎన్నుకున్నారు.మండల అధ్యక్షులుగా కల్వల రాజేశ్వర్ రెడ్డి(గాగిరెడ్డిపల్లె),ఉపాధ్యక్షులుగా కరివేద మహేందర్ రెడ్డి(గునుకులపల్లె),ప్రధాన కార్యదర్శిగా మంకు శ్రీనివాస్ రెడ్డి(నవాబుపేట),వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఐరెడ్డి చంద్రారెడ్డి,యూత్ అధ్యక్షులు గా తాటికొండ సందీప్ రెడ్డి(రేకొండ),గౌరవ అధ్యక్షులుగా చీల లక్ష్మారెడ్డి,సింగిరెడ్డి స్వామి రెడ్డిలు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రెడ్డి జేఏసీ నాయకులు తెలిపారు.రెడ్డిలకు హక్కుల సాధనకు కృషి చేస్తానని,రెడ్డి జేఏసీ సంఘం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని అధ్యక్షుడు రాజేశ్వర్ రెడ్డి తెలిపారు.తన ఎన్నికకు సహకరించిన జిల్లా నాయకులకు, మండల నాయకులకు రాజేశ్వర్ రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సమావేశంలో ఉత్తర తెలంగాణ అధ్యక్షులు పెండ్యాల రాంరెడ్డి,జిల్లా అధ్యక్షులు జున్నుతుల రాజారెడ్డి,ఉమ్మడి జిల్లా జనరల్ సెక్రెటరీ ఏనుగు చుక్కారెడ్డి,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దారం జగన్నాథ్ రెడ్డి, గ్రామాల అధ్యక్షులు గడ్డం సురేందర్ రెడ్డి,సింగిరెడ్డి రాజిరెడ్డి,జగ్గారెడ్డి,రాజేశ్వర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి,బాల్ రెడ్డి,నాగిని లక్ష్మారెడ్డి,శ్యామకూర సంపత్ రెడ్డి,కిష్టారెడ్డి,తిరుపతి రెడ్డి,మల్లారెడ్డి నరేందర్ రెడ్డి,మహేందర్ రెడ్డి,రాజేందర్ రెడ్డి, కొండల్ రెడ్డి,పీచు మల్లారెడ్డి, నారాయణరెడ్డి,పీచు ప్రభంజన్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,మధు సుధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# లెదర్ పార్కులపై గత బిఆర్ఎస్ ప్రభుత్వం చిన్న చూపు

**జమ్మికుంట, అక్టోబర్27,ప్రజాజ్యోతి:**

గత పదేండ్ల లో భారత రాష్ట్ర సమితి పాలనలో లెదర్ పార్కులపై చిన్న చూపు చూసిందని పూర్తిగా మాదిగల పట్ల వివక్ష చూపిందని మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ అన్నారు.ఆదివారంజమ్మికుంటలోని లెదర్ పార్కు ను సందర్శించిన సందర్భంగా స్థానిక లెదర్ పార్కు కమిటి నాయకులతో కలసి వారు మీడియా తో మాట్లాడారు.కేసీఆర్ పాలనలో వెనుకబడిన మాదిగలు కాంగ్రెస్ పార్టీ గెలిస్తే మాదిగల బ్రతుకులు బాగుపడతాయని ఆశపడ్డారని అందుకోసం కాంగ్రేస్పార్టీగెలుపులోమాదిగలు క్రియాశీలకంగా వ్యవహరించారని అన్నారు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



మాదిగలను ఆదుకుంటారని, లెదర్ పార్కులను ప్రారంబిస్తారనే ఆశ, నమ్మకం మాలో ఉన్నదని ధీమా వ్యక్తం చేశారు.. దానిని నిలబెట్టుకునే విదంగా ముఖ్యమంత్రి, రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు..ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో ఇప్పటికే లిడ్ క్యాప్ ఆద్వర్యంలో శిక్షణ ప్రారంభమైందని,అక్కడలెదర్కార్పొరేషన్ కు చైర్మన్ ను నియమించారని అన్నారు..ఇక్కడకూడాలెదర్కార్పొరేషన్కువెంటనేచైర్మన్నునియమించాలని, స్టేషన్ ఘన్పూర్ మెగా లెదర్ పార్కు చేస్తూ అన్నిజిల్లాల్లో ఉన్నలెదర్ పార్కులను అనుసంధానం చేసి ప్రారంబించాలని కోరుతున్నామని అన్నారు..గతంలో ట్రైనింగ్ తీసుకున్న వారిని లెదర్ పార్కులో ఉద్యోగాలు కల్పించి, కొత్తగా ట్రైనింగ్ చేసేవారికి శిక్షకులుగా నియమించాలని కొరారు. ఈ కార్యక్రమంలో మాదిగ హక్కుల దండోరా టీమ్ రేగుంట సాగర్, కవ్వంపల్లి రవి మాదిగ మహిళా ఇంచార్జ్ అందె భవాని రెడ్డి, మాట్ల రమేష్ మాదిగ, జిల్లా అధ్యక్షులు ఎల్కపల్లి రాజేందర్, కుడెల్లి ప్రవీణ్ మాదిగ, శనిగారం కవిత, గుల్లి రామన్న,లెదర్ పార్కు కమిటి సభ్యులు మోతె స్వామి, మారపెల్లి పోశెట్టి, శనిగారపు సంపత్,శనిగారపు రమేష్, ఇమ్మిడి రాజు,రాచపల్లి మానేష్, కొమురయ్య, మోరె రాజనర్సు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మున్సిపల్ చైర్మన్ విజయ్ కుమార్ సేవలు ఆదర్శప్రాయం

### మానవ విలువల పరిరక్షణ సేవ సంస్థ జాతీయ అధ్యక్షులు సత్యంగౌడ్

### ఘనంగా విజయ్ కుమార్ జన్మదిన వేడుకలు...

**హుజురాబాద్,అక్టోబర్27,ప్రజాజ్యోతి:**

హుజురాబాద్ మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్లూరి విజయకుమార్ (బ్రహ్మాచారి) నిస్వార్థ ప్రజా సేవలు ఆదర్శప్రాయమని ప్రజాకవి రచయిత మానవ విలువల పరిరక్షణ సేవ సంస్థ జాతీయ అధ్యక్షులు నాగుల సత్యం గౌడ్ అన్నారు. పట్టణంలోని అవంతి కన్వెన్షన్ హాల్లో ఆదివారం ప్రజాకవి నాగుల సత్యం గౌడ్ ఆధ్వర్యంలో వడ్లూరి విజయ్ కుమార్ 57వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేశారు. అనంతరం మంచి మనసే దేవుడి మందిరం అనేకవిత జ్ఞాపకం అందజేసి, పట్టు శాలువ కప్పి ఘనంగా సత్కరించారు. స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. పట్టణంలోని పలు ప్రధాన ప్రాంతాలలో, పలు కార్యాలయలలో కూడా విజయ్ కుమార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాకవి సత్యంగౌడ్ మాట్లాడుతూ.. హుజురాబాద్ మున్సిపల్ చైర్మన్ గా విజయ్ కుమార్ తన హయాంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించి, రాష్ట్రంలోనే మంచి గుర్తింపు పొందడన్నారు. హుజురాబాద్ ప్రజల మనసుల్లో మంచి వ్యక్తిగా ప్రజా



సేవకుడిగా చోటు సంపాదించుకున్నాడన్నారు. ఎందరో పేదలకు సహకరిస్తూ, ఆపదలో ఉన్నవారికి ఎందరికో తనవంతు సహాయాన్ని చేసి సేవలోనే నాకు ఎంతో సంతృప్తిని ఇస్తుందన్న విజయ్ కుమార్ మంచి మనసుకు నిలువెత్తు నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు కట్కూరి మల్లారెడ్డి, గూడూరి కొండల్ రెడ్డి, కె బాపురావు, పొనగంటి శ్రావణ్ కుమార్, కోళ్ల రాజన్న, శ్రావణ్, సూర్య కిరణ్, చిట్టి కుమార్, ఇమ్రాన్, జడల సమ్మయ్య, మహేందర్ రెడ్డి, చందు, కోమల్ రెడ్డి, సాయిల రాజు, నవీన్, మనమయ సంఘం మాజీ అధ్యక్షుడు నందగిరి శ్రీనివాస్, కళాసాగర్, అశోక్, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి

### తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు యువత అధ్యక్షుడు తోగరి సురేష్

**రామగిరి, అక్టోబర్27 (ప్రజాజ్యోతి):**

పెద్దపల్లి జిల్లా స్వరూప గార్డెన్లో నవంబర్ మూడో తేదీన జరిగే మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళనంలో కుల బంధవులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు యువత అధ్యక్షుడు తోగరి సురేష్ పిలుపునిచ్చారు. ఆదివారం రామగిరి మండల కేంద్రంలో మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళన పోస్టర్ ను ఆవిష్కరించారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఆత్మీయ సమ్మేళనానికి కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎంపీ అరవింద్, ఎమ్మెల్యే గంగుల కమలాకర్, ఎమ్మెల్సీ చింతపండు మహేందర్ తదితరులు హాజరుకానున్నారని కావున పెద్దపల్లి జిల్లా లోని మున్నూరు కాపు సంఘం నాయకులు, వివిధ గ్రామాల కుల బాంధవులు అధిక సంఖ్యలో తరలివచ్చి ఈ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ పోస్టర్ ఆవిష్కరణలో మున్నూరు కాపు జిల్లా యువత అధ్యక్షులు తోగరి సురేష్, రామగిరి మండలం మున్నూరు కాపు యువత అధ్యక్షుడు చీటీ సందీప్, ఆకుల నారాయణ పటేల్, శివ పటేల్, సైన్ల సత్యానారాయణ పటేల్ తదితరులు ఉన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరూ సీఎం రిలీఫ్ ఫండ్ ను సద్వినియోగం చేసుకోవాలి

### ★ నవాబుపేటలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ...




**చిగురుమామిడి, అక్టోబర్ 27 (ప్రజాజ్యోతి)**

అర్హులైన ప్రతి ఒక్కరూ సీఎం రిలీఫ్ ఫండ్ ను సద్వినియోగం చేసుకోవాలని,అన్నివర్గాల అభివృద్దె లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని కాంగ్రెస్ పార్టీ నవాబుపేట గ్రామ శాఖ అధ్యక్షుడు ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.ఆదివారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేటలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.లబ్ధిదారులైన హనుమాన్ల స్వరూప,పిల్లి రమేష్,సుంకే వెంకటలక్ష్మి లకు చెక్కులను అందజేసినట్లు శ్రీనివాస్ రెడ్డి చెప్పారు.మంత్రి పొన్నం ప్రభాకర్ కు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి,మండల ఉపాధ్యక్షుడు నరేందర్ సింగ్,మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఎండి షాబుద్దీన్,సింగిల్ విండో డైరెక్టర్ కూతురు రవీందర్ రెడ్డి,సోషల్ మీడియా కన్వీనర్ బోయిని వేణుగోపాల్,మండల యూత్ నాయకుడు వరుకోలు సంతోష్,తాజా మాజీ సర్పంచ్ సుద్దాల ప్రవీణ్,గూళ్ల కనకయ్య,బరిగెల వెంకటేశం, కంది వేణు,మేకల రాజేందర్, మాంకాల రవి,తౌడు మల్లేశం,గుళ్ల మొండి,దామ శ్రీనివాస్, సారయ్య, రవీ,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,నాయకులు పాల్గొన్నారు.

# భూ కబ్జా కు పాల్పడిన వారిపై జిల్లా కలెక్టర్, సిపి కి ఫిర్యాదు

**జమ్మికుంట, అక్టోబర్27, ప్రజాజ్యోతి:**



జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ధర్మారం శివారులో 20 ఏళ్ల క్రితం కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేసుకున్న తన ఆరు గంటల భూమిని స్థానిక అధికారుల అండదండలతో ఒక వ్యక్తి భూమి కబ్జా చేయాలని చూస్తున్నాడని, ఇట్టి విషయంపై పూర్తిస్థాయిలో విచారణ చేసి తనకు న్యాయం చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్, సీపీకి ఫిర్యాదు చేసినట్లు బాధితుడు కాటిపెల్లి రాజు తెలిపారు...బాధితుడు రాజు తెలిపిన వివరాల ప్రకారం...జమ్మికుంట మున్సిపల్ పరిధి ధర్మారం శివారులోని సర్వే నెంబర్ 465/బి/4లో 20ఏళ్ల క్రితం తన తల్లిదండ్రులులైన కాటిపెల్లి లక్ష్మి –శంకరయ్య వొడ్డెపల్లి బుచ్చిరాజలింగం కు చెందిన 6గుంటల భూమిని కొనుగోలు చేసమని అప్పటి నుండి సదరు భూమి తమ ఆధీనంలోనే ఉందన్నారు. 6నెలల క్రితం నుంచి అట్టి భూమితో ఎలాంటి సంబందం లేని ఏనుగు జయపాల్ రెడ్డి అనే వ్యక్తి తనకున్న అర్థబలం, అంగబలం ఉపయోగించి నాకు సంబందించిన 6 గుంటల భూమిని కబ్జా చేయాలని ప్రయత్నం చేస్తుండడంతో తాను ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. జయపాల్ రెడ్డి మాత్రం తనకున్న పలుకుబడిని ఉపయోగించి స్థానిక అధికారుల అండదండలతో సర్వే నెం: 464 లో 4 గుంటల భూమి తనకు ఉందంటూ అక్రమంగా సర్వే నెంబర్ 465/బి/4లోని తనకు చెందిన ఆరుగుంటల భూమిని కబ్జా చేయాలని చూస్తూ తనపై గతంలో తప్పుడు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. నా భూమిని నేను ట్రాక్టర్ తో చదును చేసుకుంటుండగా స్థానిక జమ్మికుంట పట్టణ సి.ఐ సహకారంతో నా మీద తప్పుడు కేసులు పెట్టడమే కాకుండా ట్రాక్టర్ డ్రైవర్ పై కేసు నమోదు చేసి ట్రాక్టర్ ను రెండు రోజులు స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణ లో ఉంచినట్లు చెప్పారు..జమ్మికుంట తహశీల్దార్ సైతం సదరు భూమికి సంబందించిన పత్రాలను పూర్తిస్థాయిలో పరిశీలించకుండానే నా వద్ద ఉన్న పత్రాలు సరియైనవి కాదంటూ, నాపై డిటి సంతకం ఫోర్జరీ చేసినాడని తప్పుడు ఫిర్యాదు పొలీస్ స్టేషన్ లో చేయడం జరిగిందన్నారు. తహశీల్దార్ చేసిన తప్పుడు ఫిర్యాదు ఆధారంగా నా భూమిని కబ్జా చేయాలని చూస్తున్న వ్యక్తులకు అనుకూలంగా స్థానిక సీఐ ఉన్నతాధికారులకు నివేదిక పంపించడముతో నాకు జరిగిన అన్యాయముపై నా వద్ద ఉన్న ఆధారములతో జిల్లా కలెక్టర్, జిల్లా సిపి ని కలిసి వాస్తవాలను వివరించినట్లు చెప్పారు. జిల్లా అధికారులు తక్షణమే స్పందించి పూర్తిస్థాయిలో విచారణ జరుపుతామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.. సదరు భూమి నాది కాదని తేలితే అధికారులు నాపై ఎలాంటి చర్యలు తీసుకున్న సహకరిస్తానని అన్నారు.

# బిసి కుల గణన పై బీజేపీ వైఖరి వెల్లడించాలి

## స్పందించకపోతే డిసెంబర్ 5, 6 తేదీల్లో ఢిల్లీని ముట్టడిస్తాం..

## బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్



**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:** తెలంగాణ రాష్ట్ర తరహాలోనే ఇక దేశవ్యాప్తంగా కూడా జాతి గణనలో బీసీ కులగణను చేపట్టాలని బీసీ కులగణనపై బిజెపి ప్రభుత్వం తమ వైఖరిని వెల్లడించాలని , బీసీ కులగణన చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన బిజెపి పార్టీ ఇప్పుడు పూర్తిగా విస్మరించిందన్నారు . జాతి జనగణలో కులగనను చేపట్టి బీసీ రిజర్వేషన్లను జనాభా దామాషా ప్రకారం పెంచాలన్నారు.సామాజిక రిజర్వేషన్లపై విధించిన 50% పరిమితిని ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను తీసుకువచ్చిందే బిజెపి ప్రభుత్వం అని అన్నారు. ఈ ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్ మూలంగా బీసీ విద్యార్థులకు మెరిట్ ఉన్నప్పటికీ ఎక్కువ మార్కులు పొందినప్పటికీ ఉద్యోగ అవకాశాలు రాలేదు కానీ ఈడబ్ల్యూఎస్ వర్గాలకు పరీక్ష రాస్తే మాత్రం ఉద్యోగాలు వస్తున్నాయని ఆయన ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా చేపట్టబోయే జాతి గణనలో బీసీ కుల గణన చేపట్టాలని లేనిపక్షంలో త్వరలో జరగబోయే మహారాష్ట్ర, ఝార్ఖండ్ ఎన్నికల్లో బిజెపి పార్టీకి తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. దేశ వ్యాప్తంగా తక్షణమే బీసీ కుల గణన చేపట్టాలని, మహిళా బిల్లులో బీసీ మహిళలకు సబ్కోట కల్పించాలనే ప్రధాన డిమాండ్లతో 5 , 6 తేదీల్లో వేలాది మందితో చలో ఢిల్లీ కార్యక్రమాన్ని చేపట్టి ఢిల్లీలోని ఎర్రకోట ను ముట్టడిస్తామని బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ హెచ్చరించారు.

# ఎమ్మెల్యే విజయరమణారావు, వొడితల ప్రణవ్ చిత్రపటాలకు పాలాభిషేకం



**జమ్మికుంట, అక్టోబర్27,ప్రజాజ్యోతి:** జమ్మికుంట మండలం విలాసాగర్ గ్రామం నుండి పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలోని రూపునారాయణపేట గ్రామాల మధ్య ఉన్న మానేరు పై 80 కోట్ల నిధులతో వంతెన నిర్మించడానికి కృషి చేసిన పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రామారావు కి హుజరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ చిత్రపటాలకు విలాసాగర్ గ్రామస్తులు,కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం నిర్వహించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానేరు పై మూడవ లైన్ వంతెన ఎన్నో ఏండ్ల కాలాన్ని దీని ద్వారా పెద్దపెల్లి జిల్లా నుండి వచ్చే ప్రయాణికులకు సుమారు 18 కిలోమీటర్ల ప్రయాణం తప్పుతుందని విలాసాగర్ రూపు నారాయణపేట వంతెన ద్వారా ప్రజలకు ప్రయాణం సౌకర్యవంతంగా ఉంటుందని ప్రజల చిరకాల కోరిక ఎమ్మెల్యే విజయ రామారావుకి, వొడితల ప్రణవ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు..ఈ కార్యక్రమంలో విలాసాగర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, రాచపల్లి సాగర్,మొరె శివ ,రాచపల్లి సమ్మయ్య,రాచపల్లి శ్రీనివాస్,శశి కుమార్,ఎమ్ డి ఇమ్రాన్, మోరె హరి,రాచపల్లి రాజకుమార్,చంద్రగిరి కుమార్ రాచపల్లి కొమురయ్య,సిరిసేటి ఓదెలు, ముంజాల శ్రీనివాస్, సిరిసేటి శ్రీనివాస్,ముంజాల సంతు,రాచపల్లి ఎల్లయ్య కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఓటు హక్కును వినియోగించుకోవాలి

## –బిజెపి మండల అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి





**మల్లాపూర్ అక్టోబర్ 27,ప్రజాజ్యోతి:** పట్టభద్రుల ఓటు హక్కును వినియోగించుకోవాలి బిజెపి మండల అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.ఈ సందర్భంగా మండలకేంద్రంలో పట్టభద్రులు, ఉపాధ్యాయులు ఓటర్ నమోదు కార్యక్రమం మల్లాపూర్ మండలం బిజెపి అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి మండల ఇన్చార్జి వడ్డేపల్లి శ్రీనివాస్ పాల్గొని ఓటర్ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడరు..అదిలాబాద్ నిజామాబాద్,కరీంనగర్,మెదక్, పట్టభద్రులు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని 2021 నవంబర్ లోపు డిగ్రీ పూర్తి చేసిన వారు ఎమ్మెల్సీ ఓటు అర్హులని కావున గ్రామీణ ప్రాంతంలో ఉన్న పట్టభద్రులు పెద్ద సంఖ్యలో ఓటు నమోదు చేసుకోవాలని ఆయన అన్నారు.ఈ ఓటు నమోదు కార్యక్రమంలో దాదాపుగా ఆదివారం 46 మంది పట్టభద్రులు ఓటు నమోదు చేసు కున్నాట్లు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్క బిజెపి కార్యకర్తకు అలాగే బూత్ అధ్యక్షులకు ధన్యవాదాలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి ఎర్ర లక్ష్మి , మండల ఉపాధ్యక్షులు లవంగ శివ, మండల ప్రధాన కార్యదర్శి గడ్డం నర్సారెడ్డి, మల్లాపూర్ బిజెపి పట్టణ అధ్యక్షుడు ముష్కరి రాజ్ కుమార్, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు నాగుల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల కుటుంబాన్ని పరామర్శించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్





**కోనరావుపేట అక్టోబర్ 27 (ప్రజాజ్యోతి ):** రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామంలోని జర్నలిస్టులు డప్పుల కరుణాకర్, నరేష్ ల తల్లి దేవవ్వ ఇటీవలే గుండె సంబంధిత వ్యాధితో మరణించింది. కాగా ఆదివారం వేములవాడ, ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాడ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు చేపూరి గంగాధర్, నాయకులు గొట్టే రుక్మిణి పెంతల శ్రీనివాస్, మానుక సత్యం, మల్యాల మనోజ్ దర్రా రవి, బండ సత్తయ్య, అజీమ్ పాషా, కర్ల రాజేశం తదితరులు ఉన్నారు.

# అక్రమ ఇసుక రవాణా చేస్తున్న వ్యక్తిపై కేసు నమోదు

**జమ్మికుంట, అక్టోబర్27,ప్రజాజ్యోతి:** జమ్మికుంట పోలీసులు పెట్రోలింగ్ లో భాగంగా జమ్మికుంట పట్టంలోని బొమ్మలగుడి శివాలయం దగ్గర సుమారు ఉదయం 5:30 కి ట్రాక్టర్ నెంబర్ ఏపీ 15 బి ఎన్ 8028 అను ట్రాక్టర్ విలాసాగర్ నుండి జమ్మికుంట వైపునకు వస్తుండగా పోలీసు అధికారులు అనుమతి పత్రాలు చూపమనగా సరైన అనుమతి పత్రాలు లేకుండా అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ ని పోలీసు స్టేషన్ కు తరలించి విలసాగర్ ట్రాక్టర్ డ్రైవర్ సిరిసేటి నరేష్ అనే వ్యక్తి పై కేసు నమోదు చేసి ట్రాక్టర్ స్వాధీన పరుచుకున్నట్లు జమ్మికుంట పట్టణ సీఐ వరగంటి రవి తెలిపారు.

# వాలీబాల్ క్రీడాకారులకు సన్మానం

## పోలీస్ అమరవీరుల స్మారక దినోత్సవం..




**మెట్ పల్లి, అక్టోబర్ 27, ప్రజా జ్యోతి:** జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ యొక్క ఆదేశాల మేరకు పోలీస్ అమర వీరుల దినోత్సవ సందర్భంగా జగిత్యాల జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించడమైనది, అట్టి వాలీబాల్ టోర్నమెంట్ లో మెట్ పల్లి సబ్ డివిజన్ కు చెందిన డీఎస్పీ ఉమెన్ మహేశ్వర రావు ఆధ్వర్యంలో సర్కిల్ వాలీబాల్ టీము ఫైనల్ మ్యాచ్ కు వెళ్లగా అట్టి టోర్నమెంట్లో మెట్ పల్లి సర్కిల్ కు చెందిన వాలీబాల్ టీము రెండవ బహుమతి పొందగా బహుమతిని ఎస్పీ అశోక్ కుమార్ చేతుల మీదుగా మెట్పల్లి సర్కిల్ పరిధిలోని మల్లాపూర్ మరియు మెట్పల్లి మండలాలకు చెందిన వాలీబాల్ ఆటగాళ్లను డిఎస్పి ఉమామహేశ్వర రావు మరియు మెట్పల్లి సిఐ నిరంజన్ రెడ్డి మరియు మెట్ పల్లి ఎస్సై చిరంజీవి మల్లాపూర్ ఎస్సై కిరణ్ కుమార్ టీం ను శాలువాలతో సత్కరించి అభినందన చేయడం జరిగినది. ఇట్టి సందర్భంగా ఉమామహేశ్వరరావు సబ్ డివిజన్లోని వాలీబాల్ కానీ మరియు ఇతర క్రీడా కార్యక్రమాలను పర్యవేక్షించాలని సర్కిల్ కు చెందిన ఎస్ఐలను సూచించినారు ఇట్టి కార్యక్రమంలో డిఎస్పి వెంట వాలీబాల్ టోర్నమెంట్ను ముందుండి నడిపించిన రిటైర్డ్ ఆల్ రౌండర్ గంగాధర్ శాలువాతో సత్కరించినారు.

# కార్మికులు దోపిడీకి, పీడనకు వ్యతిరేకంగా పోరాడాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి

**జమ్మికుంట, అక్టోబర్27,ప్రజాజ్యోతి:**



పేదప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై, అన్యాయాలు అక్రమాలపై, దోపిడీకి, పీడనకు వ్యతిరేకంగా పోరాడాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం ఇల్లందకుంట మండల కేంద్రంలో ప్రజాసంఘాల సమన్వయ కమిటీ సమావేశం చెల్పూరి రాములు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై వాసుదేవరెడ్డి మాట్లాడుతూ పేదల పక్షాన దేశవ్యాప్తంగా నికరంగా పోరాడుతున్నది ఎర్రజెండానే అన్నారు. కార్మికులు కర్షకులు వృత్తిదారులు విద్యార్థి యువజనలు మహిళలు మధ్యతరగతి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అనునిత్యం వివిధ రూపాల్లో ఆందోళనలో పోరాటాలు చేస్తున్నామన్నారు. ప్రజా పోరాటాల ముందు నిర్బంధ చట్టాలు నడవవన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశభక్తి ముసుగులో నేషనల్ మానిటేషన్ పైప్ లైన్ పేరుతో ఆరు లక్షల కోట్ల విలువైన ప్రభుత్వరంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు దారా దత్తం చేసిందన్నారు. దేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. బిజెపి పాలనలో మహిళలపై పిల్లలపై అత్యాచారాలు లైంగిక వేధింపులు హింస కొనసాగుతూనే ఉందన్నారు. డేటా రెండు లక్షల కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామన్నారు మోడీ ప్రభుత్వ హామీ నీటి మూటలే అయిందన్నారు. మత రాజకీయాలను ప్రోత్సహిస్తూ పబ్బం గడుపు కుంటున్నారని, మతోన్మాదం దేశ ప్రగతికి విఘాతం కలిగిస్తుందన్నారు. జమిలి ఎన్నికలు ప్రజాస్వామ్య స్ఫూర్తికి తీవ్ర విఘాతం కలిగిస్తాయన్నారు. అంతర్జాతీయ మార్కెట్లో బ్యారెల్ క్రూడాయిల్ ధరలు తగ్గినప్పటికీ పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. రాష్ట్రంలో ఆరు గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 10 నెలలు అయిపోయినప్పటికీ పథకాలు అమలుకు నోచుకోలేదన్నారు. ఒక్క ఫ్రీ బస్సు మీనాయిస్తే ఏ ఒక్క పథకం కూడా పూర్తిగా అమలు కాలేదు అన్నారు. రాబోయే కాలంలో ప్రజలను సమీకరించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు కొనసాగించాలని వాసుదేవరెడ్డి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లాకమిటీసభ్యులు శీలంఅశోక్, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్, నాయకులు తిప్పరబోయిన శ్రీకాంత్, సంతోష్, కొత్తూరి మల్లయ్య, రాజేందర్, ఆరెల్లి ఓదెల్, గందసిరి సంపత్, మల్లేష్, విక్రమ్, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు పందొమ్మిది సంవత్సరాల అసిస్టెంట్ ప్రొఫెసర్ సర్వీస్ కు రాజీనామా

### పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ

**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:**



రాబోయే ఉమ్మడి మెదక్–నిజాంబాద్–అదిలాబాద్–కరీంనగర్ జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గానికి జరిగే ఎన్నికల్లో పోటీ చేయడానికి తన 19 సంవత్సరాల సర్వీసును వదులుకోవడానికి సిద్ధపడ్డానని ప్రసన్న హరికృష్ణ ఆదివారం కరీంనగర్ లోని తన క్యాంప్ ఆఫీసులో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.ఇప్పటికే ఉమ్మడి నాలుగు జిల్లాల్లో మొదటి దఫా పర్యటన పూర్తి చేసుకున్నానని ఈ క్రమంలో ఎంతోమంది విద్యావేత్తలను, మేధావులను,పట్టభద్రులను,నిరుద్యోగులను, ఉద్యోగులను వివిధ సంఘాల నేతలను కలిశానని, ఇక నుంచి పూర్తిస్థాయిలో ప్రచారాన్ని ముమ్మరం చేయడానికి గాను తన ఉద్యోగానికి సోమవారం అనగా 28వ తేదీన ఉదయం గజ్వేల్ మహిళా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ కి తన రాజీనామా లేఖను సమర్పిస్తున్నట్టు ఈ సందర్భంగా ప్రసన్న హరికృష్ణ తెలిపారు.రాజీనామా అనంతరం ఉదయం విలేకరుల సమావేశంలో మాట్లాడి 11 గంటలకు సిద్దిపేట దగ్గరలోని రేణిగుంట టోల్గేట్ వద్దకు చేరుకొని అక్కడి నుంచి వాహన ర్యాలీ ద్వారా మధ్యాహ్నం 12గంటల 30 నిమిషాలకు కరీంనగర్ నగరంలోని పద్మనాయక కళ్యాణ మండపానికి చేరు చేరుకుంటానన్నారు. మధ్యహ్నం 12 గంటల 30 నిమిషాలకు వివిధ సంఘాల నేతలు,పట్టభద్రులు,విద్యావేత్తలతో ఆత్మీయ సమ్మేళనం ఉంటుందని తెలిపారు.ఈసందర్భంగా మిత్రులు, శ్రేయోభిలాషులు,పట్టబద్రులు,విద్యావంతులు ఆత్మీయ సమ్మేళనానికి విచ్చేసి తన ఆలోచనలు పంచుకొని ఒక మంచి మార్పుకు నాంది కావాలని కోరుకుంటున్నాను అని అన్నారు.

# పది కోట్లు దాటిన బిజెపి సభ్యత్వం.. నరేంద్ర మోడీ కే సాధ్యం

### ప్రపంచ దేశాలకు భారత్ దిక్సూచి

### తెలంగాణలో రాబోయేది బిజెపి ప్రభుత్వమే

### మాజీ మంత్రి నేరెళ్ల ఆంజనేయులు

**జమ్మికుంట, అక్టోబర్27,ప్రజాజ్యోతి:**

భారతీయ జనతా పార్టీ ఆన్ లైన్ సభ్యత్వ నమోదు దేశవ్యాప్తంగా 10 కోట్లు సభ్యత్వం దాటిందని మాజీ మంత్రి నేరెళ్ల ఆంజనేయులు అన్నారు.. ఆదివారం జమ్మికుంట పట్టణం తో పాటు మండలంలోని అంకుషాపూర్ గ్రామంలోని 211 పోలింగ్ బూతులలో ఇంటింటికి బీజేపీ సభ్యత్వ కార్యక్రమం నిర్వహించారు..ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి నేరెళ్ల ఆంజనేయులు మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో భారతదేశం నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో ముందు ఉందని అన్నారు.. అనేక రకాల హామీలతో తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని మండిపడ్డారు. అనతికాలంలోనే ప్రజల చేత చీత్కరించుకున్న ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అని, గతంలో పది సంవత్సరాలు రాష్ట్రాన్ని పాలించిన బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి, అదోగతి పాలు చేసిందని దుయ్యబట్టారు. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీకి భవిష్యత్ లేదని జోస్యం చెప్పారు. తెలంగాణలో బిజెపికి అనుకూలమైన పరిస్థితులు ఉన్నాయని, జమ్మికుంట మండలంలో బీజేపీ కార్యకర్తలు ఉత్సాహంతో పార్టీ బలోపేతానికి పనిచేస్తున్నారని అన్నారు.. ఈ కార్యక్రమంలో సభ్యత మండల ఇంచార్జ్ ఆకుల రాజేందర్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పుప్పాల రఘు, జిల్లా కార్యదర్శి చిన్న మాది నరసింహారావు, పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్, పల్లపు రవి, ఠాగూర్ రాజేష్, అప్పం మధు యాదవ్, మోడం రాజు, బూరుగుపల్లి రామ్, అప్పల రవీందర్ కొండపర్తి ప్రవీణ్,పుల్లూరు ఈశ్వర్, వాసుదేవ రెడ్డి, కైలాసకోటి గణేష్, భీమిలి కిషన్ రావు, కావిటీ కుమార్, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే



**కొడిమ్యాల, అక్టోబర్ 27, (ప్రజాజ్యోతి ):**

మండల కేంద్రానికి చెందిన కొత్తూరి సురేందర్,గుమ్మడిదారి రాజేశం వివిధ కారణాలతో మృతిచెందడం జరిగింది.విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి 10,000రూపాయల ఆర్థికసాయం అందించడం జరిగింది.మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిలివేరి నారాయణ,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గడ్డం జీవన్ రెడ్డి, చొప్పదండి మార్కెట్ కమిటీ ఛైర్మన్ కొత్తూరి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# వసుధ హాస్పిటల్ ఆధ్వర్యంలో స్త్రీలకు ఉచిత వైద్య శిబిరం



**కోరుట్ల అక్టోబర్ 27 ప్రజాజ్యోతి**

కోరుట్ల పట్టణంలో 21 వార్డులోనీ ఉర్దూ మిడియం స్కూల్ లో ఆదివారం రోజున "వసుధ హాస్పిటల్" కోరుట్ల వారి ఆధ్వర్యంలో స్త్రీల వైద్యులచే మహిళలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వసుధ హాస్పిటల్ నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానీ కోరుట్ల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండీ. రిజ్వాన్ పాషా సందర్శించి వసుద హాస్పిటల్ డాక్టర్ మరియు సిబ్బంది చేస్తున్న సేవలను చూసి వారిని అభినందించినారు.

# ఏఎంసి డైరెక్టర్ ను సన్మానించిన రాపుల్స్ యూత్



**మల్లాపూర్ అక్టోబర్ 27, ప్రజాజ్యోతి:**

మల్లాపూర్ మండలంలోని కొత్త దాం రాజు పల్లి గ్రామంలో ఏఎంసి డైరెక్టర్ బద్దం రాధా–సుధాకర్ రెడ్డి,అలాగే కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ కార్యదర్శిగా రమేష్ లని రాపుల్స్ యూత్ తరపున శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాపుల్స్ యూత్ అధ్యక్షుడు సింగు.నరేందర్,ఉపాధ్యక్షులు మామిడాల.శ్రీనివాస్,యూత్ సభ్యులు బద్దం.శ్రీనివాస్ రెడ్డి,ప్రశాంత్, తిరుపతి,రాకేష్, మహేష్,కిసాన్ కాంగ్రెస్ జిల్లా కార్యవర్గ సభ్యులు గడ్డం.నవీన్,నిగ.రవి,సుధాకర్,మధు, సంతోష్,అశోక్,సాయి, మంచి నీళ్ళ బావి వాడకట్టు సభ్యులు పాల్గొన్నారు.